వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే

వార్డు ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట, డిసెంబర్ 24: పట్టణంలోని 1, 2, 3 వార్డుల్లో ఆదివారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పర్యటించారు. వీధుల్లో తిరుగుతూ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటితో పాటు ఇతర సమస్యలను వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్అ నసూయ,ము న్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ, డిసెంబర్ 24 : కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రైతువేదిక భవనంలో 65మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయంలోకి వచ్చానని తెలిపారు. మండలంలోని వేపూర్‌ను మండల కేంద్రం చేస్తాన్నారు. మండలాభివృద్ధి కోసం పార్టీలకతీతంగా కలిసి పనిచేద్దామన్నారు. ప్రజాప్రతినిధులు గతం మరచిపోయి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఎవరైనా లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తే వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. దళారులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆడబిడ్డ పెండ్లి చేసిన తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మి డబ్బులు ఎంతో ఉపయోగపడుతున్నాయి. 18ఏళ్లు నిండిన తరువాతనే ఆడపిల్లల పెండ్లి చేయాలన్నారు. మండల జర్నలిస్టుల అధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వివిధ దినపత్రికల జర్నలిస్టులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధిపై పలు విషయాలపై ఎమ్మెల్యే చర్చించారు. మండలాభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్టానాయక్, ఎంపీడీవో ధనుంజయగౌడ్, ఎంపీపీ బాలరాజు, వైస్ ఎంపీపీ లక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Abdul Saleem S/o Khaja Moinuddin, age 43 years, Occ: Business, R/o H.No.3-10-71, Baharpet Ting Pather, Narayanpet town & Dist. **Applicant/ Borrower/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Open residential plot bearing Plot No.71, admeasuring 266.66 Sq.Yrds., out of Sy.No.614, 615, 616, 617 & 618/a/a situated in Ward 5, Bock 5, at Pallabuzurgu Village shivar, Narayanpet Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.72 & 73, **West:** Plot No.70, **North:** P20 Ft wide Road, **South:** Plot No.84.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు V. Sandhya Rani S/o Vadde Govind, age 24 years, Occ: Agri., R/o H.No.2-71/2, Avusalonipalli Village, Utkoor Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing H.No. 4-4/31, Assessment No.307, Plot admeasuring 175.66 Sq.Yrds., RCC Plinth area 462 SFT., situated at Avusalonipalli Village Shivara of Utkoor Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** House of Neerati Gajalamma, **West:** House of Chinna Venkataiah, **North:** CC Road, **South:** Open place of B. Shanthappa.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt. Mangamma W/o Venkataiah, age 45 years, Occ: Agri., R/o H.No.1-89, Nidjintha Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Open Residential Plot bearing Plot No.11, admeasuring 186.66 Sq.Yrd., out of Sy.No.3/A & 3/e situated in Akash City-II, at Amisthapur Village Shivar, Bhoothpur Mandal, Mahabub nagar Dist., which is bounded as under : **East:** Plot No.15, **West:** 50 Ft. wide road, **North:** Plot No.12, **South:** Plot No.10

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Bangla Mosin S/o Bangla Abdul Azeez, age 30 years, Occ: Business, R/o H.No. 6-272, Madharam Road, Marikal Vil., Marikal Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

1) Open Residential Plot bearing Plot No.6, admeasuring 224.10 Sq.Yrd., out of Sy.No.734/A/2 & 743/A/1/2 situated at Marikal Village Shivar, Marikal Mandal, Narayanpet Dist., DTLP No. 08/ 2022/DTCPO/NRPT which is bounded as under : **East:** 33 Ft wide Road, **West:** Others Land, **North:** Plot No.5, **South:** Plot No.7
2) Open residential plot bearing Plot No.11 (Part), admeasuring 193 Sq.Yrds., out of Sy.No.743/A/2 & 743/A/1/2 situated at Marikal Village Shivar, Marikal Mandal, Narayanpet Dist., DTLP No.08/ 2022/DTCPO/NRPT which is bounded as under: **East:** DTLP No.11/2022/DTCPO/NRPT, **West:** 33Ft. wide Road, **North:** Part of plot No.11, **South :** 33Ft. wide Road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బ్రహ్మోత్సవ శోభ

- మక్తల్ పడమటి అంజన్న ఉత్సవాలకు ధ్వజారోహణంతో అంకురార్పణ
- చిన్నరాజమూరులో కనులపండువగా ప్రారంభమైన వేడుకలు

ఆంజనేయస్వామి మూల విరాట్

మక్తల్ టౌన్, డిసెంబర్ 24 : మక్తల్‌లోని పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు ఆదివారం ఉదయం ధ్వజారోహణంతో అంకురార్పణ చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఏడుగంటలకు పట్టణంలోని ఉత్తరాది మఠం నుంచి స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు భీమాచార్య ప్రాణేశాచార్యులు ఆధ్వర్యంలో ధ్వజారోహణం, అలంకార ఉత్సవం, హనుమత్ వ్రతం, సాయంత్రం 6 గంటలకు గజవాహన సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రాణేశాచారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. నేటి నుంచి 30వ తేదీ వరకు పడమటి అంజన్న ఉత్సవాలు నిర్వహిస్తామని, ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం 26న(మంగళవారం) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్వామివారి ఉత్సవాలకు తెలంగాణ జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈవో శ్యాంసుందరాచారితోపాటు పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చిన్నరాజమూరులో..

దేవరకద్ర, డిసెంబర్ 24 : మండలంలోని చిన్నరాజమూర్‌లో వెలిసిన ఆంజనేయస్వామి బ్రహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అర్చకులు తెల్లవారు జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజారోహణం, పంచామృతాభిషేకంతోపాటు ఆకుపూజ, హోమాలు నిర్వహించారు. రాత్రి స్వామివారికి హంసవాహన సేవ నిర్వహించిన అనంతరం శ్రీనివాస కల్యాణాన్ని కనులపండువగా జరిపించారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున చేరుకున్నారు. దాసంగాలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. స్వామివారి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

28 నుంచి 'ప్రజాపాలన'

- కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 24: ఈనెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం ముగిసిన అనంతరం జిల్లా, మండల అధికారులతో వీసీ ద్వారా కలెక్టర్ పలుసూచనలు, సలహాలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలకు సంబంధించి ప్రజాపాలనలో అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జనవరి 1వ తేదీ సెలవు రోజు తప్ప మిగిలిన అన్ని రోజుల్లో ఉదయం 8గంటల నుంచి 12 గంటల వరకు ఒక గ్రామం, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయత్రం 6 గంటల వరకు మరో గ్రామంలో, మున్సిపాలిటీల్లోనూ ఇదేప్రకారం ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. దరఖాస్తులు స్వీకరించిన అనంతరం రసీదు అందించడంతోపాటు ప్రతి దరఖాస్తును డిజిటలైజ్ చేయాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు మండలంలో తాసీల్దార్ అధ్యక్షతన ఒక బృందాన్ని ఎంపీడీవో అధ్యక్షతన మరో బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈనెల 25 మధ్యాహ్నం 12 గంటల్లోగా షెడ్యూల్ సమర్పించాలని ఆదేశించారు. గ్రామ సభలనిర్వహణలో భాగంగా ముందుగానే రూపొందించిన దరఖాస్తులను లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని, ఇంటికో దరఖాస్తు చొప్పున ఇవ్వాలని, 6 గ్యారెంటీలకు సంబంధించి లబ్ధిదారులకు ఏంఅవసరం ఉందో దరఖాస్తులో నింపి సిద్ధంగా పెట్టుకునేలా లబ్ధిదారులకు చెప్పాలన్నారు. అనంతరం దరఖాస్తులను తీసుకోవాలని, గ్రామ సభలో ప్రతి టీంలో 8 నుంచి 10 మంది సిబ్బందిని నియమించాలని, 8 నుంచి 10 కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామసభ పూర్తయిన తరువాత మిగిలిపోయిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లోనూ దరఖాస్తులను స్వీకరించాలన్నారు. కార్యక్రమ నిర్వహణలో తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీ వద్ద ప్రాథమిక చికిత్స శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి షెడ్యూల్ ఆమోదంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరగాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, ఎస్. మోహన్‌రావు, తాసీల్దార్లు ఉన్నారు.

జాతీయస్థాయి టోర్నీలో సత్తాచాటాలి

రాష్ట్ర బాలికల వాలీబాల్ జట్టు

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 24 : జాతీయస్థాయి వాలీబాల్ టోర్నీలో రాష్ట్రబాలికల జట్టు సత్తాచాటాలని జిల్లా వాలీబాల్ సంఘం సెక్రటరీ మహ్మద్‌హనీఫ్ అన్నారు. తమిళనాడులో ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలికల వాలీబాల్ టోర్నీ లో పాల్గొనే రాష్ట్ర బాలికల జట్టు తరలివెళ్లింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జట్టు సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులకు కొదువలేదని, జాతీయ, అంతర్జాతీయ టోర్నీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటారని గుర్తుచేశారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులకు అండగా ఉంటామన్నారు. టోర్నీలో క్రీడాకారులు తమ ప్రతిచాటి రాష్ట్ర జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వాలీబాల్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నవీరయ్య, దస్తగిర్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు వేణుగోపాల్, బాలరాజు, కోచ్ మేనేజర్ మమత, ముస్తాఫా పాల్గొన్నారు.

బాలికల జట్టు..

అమూల్య, సంజన (నిజామాబాద్), రవీనా (కామారెడ్డి), శ్రీజన(నల్గొండ), హాసి న, శ్రీనిధి (మేడ్చల్), సంగీత(హన్మకొండ), సమీనాబేగం (మహబూబ్‌నగర్) కేతన (హైదరాబాద్) అర్చన (రాజన్న సిరిసిల్ల), అంబిక (ఖమ్మం), అక్షయ (మెదక్).

పెండింగ్ స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలి

పాలమూరు, డిసెంబర్ 24 : మహబూబ్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ఆదివారం జిల్లా ఎస్‌ఎఫ్ఐ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ బకాయిలు దాదాపు రూ.7,750కోట్లు ఉన్నాయని, తక్షణమే వాటిని విడుదల చేయాలని కోరారు. చాలామంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుతున్నారని, స్కాలర్‌షిప్ విడుదల కానందున విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ బీసీ మహిళా కళాశాల హాస్టల్ అదనంగా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలలో 3,500 మంది విద్యార్థులు చదువుతున్న కళాశాలలో ఏ మాత్రం కనీసమైన మౌలిక వసతులు లేవన్నారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు ఈశ్వర్, నందు, రాము, భాను తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 24: యూపీహెచ్‌సీ హెల్త్ సెంటర్లలో దశాబ్ద కాలంగా విధులు నిర్వహిస్తున్న రెండో ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న అన్నారు. ఆదివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డికి వినతిపత్రం అందజేశారు. రెండో ఏఎన్ఎంలకు తగిన న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కొండన్న తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, యూనియన్ సభ్యులు సరస్వతి, పుష్పలత పాల్గొన్నారు.

నేషనల్ అథ్లెటిక్స్‌కు మహిళల జట్టు

పాలమూరు, డిసెంబర్ 24 : ఆల్ ఇండియా సౌత్‌జోన్ ఇంటర్‌యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలకు ఆదివారం పాలమూరు విశ్వవిద్యాలయంలోని మహిళల జట్టు బయలుదేరిందని పీయూ పీడీ డా.శ్రీనివాసులు తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఈనెల 26 నుంచి 29వరకు నిర్వహించనున్న టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ క్రీడాకారులకు ఆటలో మెలకువలు తెలిపి ట్రాక్ షూ, టీం యూనిఫామ్స్ అందజేశారు.

భూత్పూర్‌కు చేరిన అయోధ్య రామయ్య అక్షింతలు

భూత్పూర్ : అమిస్తాపూర్‌లో అక్షింతలను అందజేస్తున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

భూత్పూర్, డిసెంబర్ 24 : అయోధ్య శ్రీరాముడి అక్షింతలు టీటీడీ వారి ఆధ్వర్యంలో ఆదివారం భూత్పూర్‌కు చేరుకున్నాయి. పట్టణంలోని అమిస్తాపూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో విశ్వహింద్ పరిషత్, మాతృమండలి సభ్యులు ప్రత్యేకంగా పూజలను నిర్వహించి మండలంలోని గ్రామాలకు కలశాలతో అందజేశారు. అనంతరం భజనమండలి సభ్యుడు కృష్ణయ్యగౌడ్ మాట్లాడుతూ జనవరి 1వ తేదీన మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాతృమండలి సభ్యు లు హేమలత, శ్రీలత, రామేశ్వరమ్మ ఉన్నారు.

శ్రీరాముని అక్షింతలు వితరణ

రాజాపూర్, డిసెంబర్ 24 : అయోధ్య రామమందిర అక్షింతలు ఆదివారం మండల కేంద్రంలోని శివాంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నట్లు విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు రాము తెలిపారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటా ఉత్సవాలు జరుపుకునేందుకూ ఇంటింటికీ అక్షింతలు, అయోధ్య శ్రీరాముని కరపత్రాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శివాంజనేయస్వామి ఆలయంలో రాముని అక్షింతలకు, కరపత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాలకు అ క్షింతలు, కరపత్రాలు పంపిణీ చేశారు. కా ర్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కృష్ణయ్య, అచ్చయ్య, నర్సింహులు, రాజు, బా లరాజు, జగదీశ్వర్, మధు, అనంద్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CC CAMERAS

★ CC TV's set కేవలం 8,999/- మాత్రమే 4 no's Cam's, I XVR, 500 GB HDD, 40 Mtr. Cable, Cell No.6303105278, 9866794809.

NT-MBNR

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.

NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095

NT-320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-314383-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794

నేడు క్రిస్మస్ పర్వదినం

- విద్యుద్దీపాలతో ముస్తాబైన చర్చిలు

జడ్చర్లటౌన్ : విద్యుద్దీపాలతో ముస్తాబైన చర్చి

జడ్చర్లటౌన్, డిసెంబర్ 24 : క్రైస్తవుల ఆరా ధ్య దైవుడు యేసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని సోమవారం జడ్చర్లలో క్రైస్తవులు క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. క్రిస్మస్ సందర్భంగా జడ్చర్ల మం డలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిలను విద్యుత్తుకాంతి దీపాలతో అలంకరించారు. జడ్చర్ల పట్టణంలోని బేతని ఎం.బీ. చర్చి, కావేరమ్మపేటలోని సెంటినరి ఎం.బీ.చర్చి, ఐపీసీ చర్చి, ఉసన్న చర్చి, యేసుకృపా ప్రార్థన మందిరం, స్విహేన్ ప్రార్థన మందిరం, పెంటకొస్టన్ చర్చి, బాదేపల్లిలో యేసుక్రీస్తురాజు ఆలయం చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. మండలంలోని గంగాపురం, ఆల్వాన్‌పల్లి కాలనీ, బూర్గుపల్లి, పోలేపల్లి, లింగంపేట, కోడుగల్ గ్రామాల్లోని చర్చిలను ముస్తాబు చేశారు. పలు చర్చిల్లో క్రిస్మస్ సందడి మొదలయ్యింది. ప్రత్యేకంగా యేసుక్రీస్తు సందేశాలు, ప్రార్థనలు, కేకు కటింగ్, భక్తిగీతాలను ఆలపిస్తున్నారు. రెండు రోజులుగా పలు చర్చిల్లో క్రైస్తవులు ప్ర త్యేకంగా కేక్‌కట్ చేసి క్రిస్మస్ సంబురాలు నిర్వహించడంతోపాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం క్రిస్మస్ పండుగ నేపథ్యంలో పట్టణంలో పలు రాజకీయ నాయకులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్లను ఏర్పాటు చేశారు. చర్చిల్లో ప్రత్యేకంగా క్రిస్మస్ పండుగ పార్థనలకు ఏర్పాట్లు గావించారు.

క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 24 : క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రార్థన మందిరాలను ముస్తాబు చేశారు. ఆదివారం అడ్డాకులలో ఎంబీ చ ర్చిని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. క్రిస్మస్ వేడుకను పురస్కరించుకొని పాస్టర్, మత పెద్దలతోపాటు కలిసి సామూహికంగా యేసు ప్రభువును కొనియాడుతూ ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఏర్పా ట్లు చేశారు. అదే విధంగా ఆదివారం ప్రభుత్వం తరపున అడ్డాకులలో క్రైస్తవులకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి నూతన దుస్తులను పంపిణీ చేశారు.

అడ్డాకులలో విద్యుత్ దీపాలతో చర్చి

పాలమూరులో..

పాలమూరు, డిసెంబర్ 24: మహబూబ్‌నగర్ ఎంబీసీ చర్చిలో క్రిస్మస్ ఘనంగా నిర్వహించనున్నట్లు చర్చ్ పాస్టర్ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా చర్చిలో మధ్యాహ్నం 12గంటల నుంచి సర్వీసు ప్రారంభవుతుందని, కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొనాలని కోరారు.

సీఎం సమావేశానికి హాజరైన కలెక్టర్, ఎస్పీ

సమావేశంలోకలె క్టర్ రవినాయక్, ఎస్పీ శ్రీహర్షవర్ధన్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 24 : హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ జి.రవి నాయక్, ఎస్పీ శ్రీహర్షవర్ధన్ హాజరయ్యారు.

మాజీ మంత్రి మల్లికార్జున్‌కు నివాళి

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 24: మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున్ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీలో గల విగ్రహానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నంశ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మల్లికార్జున్ సతీమణి భాగ్యలక్ష్మి, నాయకులు లక్ష్మణ్‌యాదవ్, బెక్కరి అనిత, ఆనంద్‌గౌడ్, సాయిబాబా పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి పరామర్శ

మాగనూర్, డిసెంబర్ 24 : మండలంలోని అచ్చంపేట గ్రామానికి చెం దిన విద్యార్థి ఆంజనేయులు (19) మనస్థాపంతో మృతి చెందడంతో ఆయ న కుటుంబాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం కుటుంబ సభ్యు లను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద కొడుకులాగ ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్పీ వెంకటేశ్

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 24 : రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన ఎన్పీ వెంకటేశ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. మూడో సారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికవడం పట్ల ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు గజానంద్, బాను, నగేశ్, వడ్డెన్న హర్షం వ్యక్తంచేశారు.

5వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, డిసెంబర్ 24: మహబూబ్‌నగర్ రాంరెడ్డిగూడెం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి 2024-25 ఏడాదికి సంబంధించిన ఉ మ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ భవాని ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. అందుకు 4వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, పరీక్ష 2024 ఫిబ్రవరి 11న నిర్వహించనున్నట్లు తెలిపారు.

ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు

జడ్చర్ల, డిసెంబర్ 24 : జడ్చర్ల మున్సిపాలిటీలోని సిగ్నల్ గడ్డ వద్ద గల రైల్వేబ్రిడ్జీకి ఇరువైపులా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 167వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు విస్తరణ చేశారు. జడ్చర్ల సిగ్నల్‌గడ్డ వద్ద రైల్వే బ్రిడ్జి ఉండడంతో దాదాపు ఒక కిలోమీటరుకు పైగా రోడ్డు పనులు నిలిచిపోయాయి. అంటే ఎల్ఐసీ కార్యాలయం నుంచి కల్వకుర్తి రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు రోడ్డు పనులు నిలిచాయి. రైల్వేశాఖ, ఆర్అండ్‌బీ నుంచి రోడ్డు, బ్రిడ్జీ నిర్మాణ పనులకు అనుమతులు రావడంతో బ్రిడ్జీ వద్ద ఆగిపోయిన పనులు ప్రారంభమయ్యాయి. ఈ బ్రిడ్జీ పనులతోపాటు మిగిలిన రోడ్డు విస్తరిణ పనులు పూర్తయితే జడ్చర్లలోని సిగ్నల్‌గడ్డ వద్ద ట్రాఫిక్ సమస్య తీరుతుంది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

దేవరకద్ర, డిసెంబర్ 24 : మండల కేంద్రంలో ఆర్‌వోబీ కింద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ మేరకు ఆర్వోబీ కింద ప్రమాదవశాతు గుర్తు తెలియని వ్యక్తి (68) మృతదేహం ఉన్నట్లు స్థానికులు తెలుపడంతో పరిశీలించి మృతదేహన్ని పోస్టుమార్టు నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించామని, మృతదేహన్ని ఎవరైన గుర్తించినట్లేతే పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

ఆర్ఎన్ఆర్‌కు రూ. 3,407

నవాబ్‌పేట, డిసెంబర్ 24 : ఆర్ఎన్ఆర్ వరి సన్న రకం ధాన్యానికి ఆదివారం నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాకు రూ.3,407 ధర లభించింది. ఆదివారం మార్కెట్ యార్డుకు 39,907 బస్తాల ఆర్ఎన్ఆర్ ధాన్యం వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. హంస(దొడ్డు) రకం ధాన్యానికి క్వింటా రూ.2,169 ధర వచ్చినట్లు వివరించారు. 7,210 బస్తాల హంస ధాన్యం వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి పేర్కొన్నారు.

జాజాపూర్‌లో ముగిసిన ధార్మిక కార్యక్రమం

నారాయణపేటరూరల్, డిసెంబర్ 24 : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూధర్మ ప్రచార పరిషత్ మహబూబ్‌నగర్ జిల్లా శాఖ టీటీడీ కల్యాణ మండపం ఆధ్వర్యంలో జాజాపూర్‌లో మూడు రోజులుగా జరిగిన ధార్మిక కార్యక్రమాలు శనివారం ముగిశాయి. చివరి రోజు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగంధమ్మకోట్ల జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

రాజాపూర్, డిసెంబర్ 24 : మండలంలోని తిర్మలాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన తిరుపతయ్య అదివారం రూ.21,116లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తిరుపతయ్యను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, డిసెంబర్ 24: వరినాటు వేయడానికి వెళ్లిన యువకుడు విద్యుదాఘాతంతో మృత్యువాతపడ్డాడు. ఈ ఘటన ఆదివారం మహబూబ్‌నగర్ మండలం జమిస్తాపూర్‌లో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు కథనం మేరకు జమిస్తాపూర్‌కు చెందిన పసుల గోపాల్ కుమారుడు పసుల శరత్ కుమార్(19) ఆదివారం ఉదయం 5గంటల సమయంలో తండ్రితో పాటు గ్రామ శివారులోని వీరి పొలంలో పని కోసం ఆటోలో వెళ్లారు. వరి చేను వద్ద కరెంట్ మోటర్ ఆన్ చేస్తుండగా కరెంట్ షాక్ తగిలి అక్కడే కుప్పకూలాడు. గమనించిన తండ్రి, ఇతర కూలీలు వెంటనే మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతిచెందాడని తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

జడ్చర్లటౌన్/మిడ్జిల్, డిసెంబర్ 24 : గొల్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో మిడ్జిల్ మండలం బైరన్‌పల్లికి చెందిన మహేశ్(23) గుర్తు తెలియని రైల్ కింద పడి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి మృతుడి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ చెప్పారు. కాగా మిడ్జిల్ మండలం బైరంపల్లి గ్రామంలోని కంకర క్రషర్ మిషన్ వద్ద మహేశ్ టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. మహేశ్ మృతదేహన్ని క్రషర్ మిషన్ వద్ద రూమ్‌లో ఉంచి తమ న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు.